ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,
గురువారం 30, మార్చి 2023 8 పేజీలు

## పండుగలు స్నేహపూర్వకంగా జరుపుకోవాలి

- జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్



2 లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 31
సహర్
ఉ॥ 04 : 22



# భానుడి భగభగ ప్రజలు విలవిల



2 లో..

--వడదెబ్బ లక్షణాలు, ముందు జాగ్రత్త చర్యలు, నివారణ మార్గాలు

ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉంది. పగటిపూట బానుడు తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. మార్చి నెలలోనే ఇంత ఎండ తీవ్రత ఉంటే మే నెలలోనే ఏ విధంగా ఉండబోతుంది. ఈ ఏడు తీవ్రమైన ఎండలు ప్రజల్ని ఇబ్బంది పెట్టే విధంగా కనబడుతున్నాయి వడదెబ్బ తగలకుండా ఎలా నివారించుకోవచ్చు అసలు వడదెబ్బ అంటే ఏమిటి? ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలో, డాక్టర్లు ఏమి సూచిస్తున్నారు?

**వడదెబ్బ అంటే ఏమిటి..(హీట్ స్ట్రోక్)...**

పరిసరాల్లో ఎక్కువ ఉష్ణోగ్రత వల్ల శరీరంలోని వేడిని నియంత్రించే విధానం విఫలమవడం. ఎక్కువ వేడియైన వాతావరణంలో సరైన మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోకుండా వ్యాయామం చేయడం వల్ల కలిగే అధిక వేడిని శరీరం తట్టుకోలైనప్పుడు ఇది సంభవిస్తుంది.

వివరాలు 2 లో..

# ప్రజలు పౌర హక్కులు, అట్రాసిటి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

ప్రజలు పౌర హక్కులు, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, సంబంధిత అధికారులు, జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటిసభ్యులు ఈ దిశగా ప్రయత్నం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.



-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

# 10వ తరగతి వార్షిక పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలి



2 లో..

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 3వ తేదీన ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి పాఠశాల విద్యా కార్యదర్శి దేవసేన, ఉన్నతాధికారులతో కలిసి వార్షిక పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులతో సమీక్షా నిర్వహించారు.

# భద్రాద్రి జల ప్రసాదంను ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



8వ పేజీలో...

# దత్తత గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



2 లో..

దత్తత గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

ఖానాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కొలాంగూడ గ్రామాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సందర్శించారు. ప్రధాన రహదారి నుంచి కొలాంగుడా గ్రామంలోకి నడుచుకుంటూ వెళ్లారు. కలెక్టర్‌కు గ్రామస్థులు సాంప్రదాయబద్ధంగా మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు.

# భానుడి భగభగ ప్రజలు విలవిల

**మొదటి పేజి తరువాయి :** అధిక ఉష్ణోగ్రతలు శరీరం యొక్క ప్రాథమిక అవయవాలను విఫలమయ్యేలా చేస్తాయి. వేడికి సంబంధించిన సమస్యలలో వడదెబ్బ చాలా తీవ్రమైనది. శరీరంలో వేడి చల్లబడడానికి చెమట పట్టటం, కొన్నిసార్లు రక్తంలోని ద్రవం ఆవిరైపోతుంది. అప్పుడు శరీరంలో ఉష్ణోగ్రతలను నియంత్రించే వ్యవస్థ అదుపు తప్పి, చెమట పట్టటం కూడా ఆగిపోయి శరీర ఉష్ణోగ్రత బాగా పెరిగిపోతుంది. కొన్ని సందర్భాల్లో శరీరం ఉష్ణోగ్రత 106 డిగ్రీలు కూడా దాటవచ్చు ఆ సమయంలో శరీరాన్ని ముట్టుకుంటే వేడిగా కాలుతూ ఉంటుంది. చర్మం పొడిబారిపోతుంది నీరు, రక్తం పరిమాణం తగ్గడం వల్ల రక్తపోటు కూడా పడిపోతుంది.

**---వడదెబ్బ లక్షణాలు**

ఎండవేడిని తట్టుకోలేక కొంతమందిలో తీవ్రమైన నీరసం, నిస్సత్తువ, నిస్త్రాణత ఉంటుంది. చుట్టు పక్కన ఉన్న వేడిగాలిని శరీరం తట్టుకోలేకపోతుంది. చల్లబరుకోవడానికి ఇది ఒక హెచ్చరిక విపరీతంగా చెమట పట్టడం, వ్యాస ఎక్కువగా తీసుకోవాల్సి రావడం, ఎక్కువ చెమట పట్టటం వల్ల, శరీరంలో లవణాలు కూడా బయటకు వెళ్లిపోతాయి, నాడీ వేగం కూడా తగ్గుతుంది. ఇదే పరిస్థితి ఎక్కుసేపు కొనసాగితే వడదెబ్బకు దారితీస్తుంది. మనిషి ప్రాణాలు కూడా పోవచ్చు



**-కండరాల తిమ్మిరి**
**-భారీ చెమట పట్టడం**
**-విపరీతమైన బలహీనత**
**-తలనొప్పి**
**-వాంతి**
**-అధిక హృదయ స్పందన**
**---పాలిపోయిన చర్మం**
**-ముదురు రంగు మూత్రం**

-కారణాలు.. జీవక్రీయలో భాగంగా ఎక్కువ వేడి ఉత్పన్నం కావడం పరిసరాల్లో వేడి ఎక్కువగా ఉండటం, వంటి కారణాల వల్ల శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ సరిగా పనిచేయక, శరీర ఉష్ణాగ్రత అమాంతం పెరిగిపోయి శరీరం చల్లపడడానికి అట్టుకునే పదార్థాలైన ఆల్కహాల్, ఉత్ప్రేరకాలు కొన్ని రకాల ఔషధాలు మొదలైనవి డిహైడ్రేషన్ కలుగజేస్తాయి. పెద్దగా గాలి ఆడని ప్రదేశాల్లో నివాసం ఉండే వారికి ఎక్కువ ప్రభావితం చేస్తుంది.

**--హీట్ స్ట్రోక్ నియంత్రణ, చికిత్స విధానం,,,**

వడదెబ్బకు గురైనప్పుడు నివారించడానికి అధికంగా నీరు తీసుకోవాలి, నీటి శాతం ఎక్కువగా ఉన్న పదార్థాలు తినాలి ముఖ్యంగా పుచ్చకాయ, స్ట్రాబేర్రి జ్యూస్ త్రాగాలి. అధిక వేడి వాతావరణానికి దూరంగా ఉంటూ చల్లటి వాతావరణంలోకి మారాలి.

--హీట్ స్ట్రోక్‌కు చికిత్స...

వడదెబ్బకు గురైనప్పుడు శరీరాన్ని వేగంగా చల్లబరిచే, ప్రయత్నం చేయాలి సైలెంట్ నీళ్లు చల్లడం, ఫ్యాన్ గాలి దారాలంగా ఉండే చోటికి వెళ్లడం, డాక్టర్ సలహా తీసుకోని చల్లటి సెలైన్లను నరాల ద్వారా ఎక్కించడం కూడా చేయవచ్చు.

---వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు...

-ఎండలో ఎక్కువ తిరగరాదు...

-అవసరమై బయటికి వెళితె నెత్తికి గొడుగు లేదా టోపి రక్షణగా వాడాలి...తగీనన్ని నీళ్లు తాగాలి.

**--కారం, మాసాల పదార్థాలు తినడం తగ్గించాలి.**

**-తేలికపాటి ఆహారం తీసుకోవడం మజ్జిగ తాగడం**

-ప్రతి అరగంటకోకసారి తగినంత నీరు త్రాగడం.. ఈ జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి.

# ప్రజలు పౌర హక్కులు, అట్రాసిటి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**మొదటి పేజి తరువాయి :** బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. మాధుసూధన్ నాయక్, డిసిపి సుదీర్ రామ్‌నాథ్ కేకన్, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎసిపి తిరుపతి రెడ్డి, సదయ్య, నరేందర్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వేణు, శ్యామలాదేవి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలలకులు పోటు రవీందర్ రెడ్డితో కలిసి ఎస్‌సి.,, ఎస్‌టి., అట్రాసిటిపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేవంలో జిల్లా అధికారులు, కమిటి సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అట్రాసిటి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, చట్టంపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని ఎస్‌సి., ఎస్‌టి. విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ బాధితులకు సత్వర న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. గ్రామాలలో సివిల్ రైట్స్ డే సందర్భంగా నిర్వహించే సభలలో పంచాయతీరాజ్, పోలీస్, రెవెన్యూ, అటవీ, ఆరోగ్య, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలని, రాజస్వ మండల అధికారి ఈ మేరకు పర్యవేక్షించాలని, ఆయా మండలాల తహసిల్దార్ల సమన్వయంతో గ్రామసభల వివరాలు అందరికి తెలిసే విధంగా రెండు రోజుల ముందు నుండి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పురపాలక సంఘాల పరిధిలో సివిల్ రైట్స్ డే సభలను నిర్వహించడం కమీషనర్లు బాధ్యతగా తీసుకోవాలని ఈ సభలకు అందరు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రైమాసికంలో సమావేశాలు ఏర్పాటు చేసేందుకు వేదికలకు సంబంధించిన వివరాలు కమిటీ సభ్యులకు, నాయకులకు తెలియ జేయాలని అన్నారు. నమోదైన కేసులపై పూర్తి స్థాయి విచారణ జరపాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికార యంత్రాంగం మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధరణి పోడుభూముల సమస్యలపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ధరణికి సంబంధించి ప్రభుత్వం అందించి 33 మాడ్యుల్స్ ద్వారా అందిన దరఖాస్తులను అధి కారులు సమన్వయంతో వేగ వంతంగా పరిష్కరించాలని తెలిపారు. వృద్ధాప్య ఫించన్ల సంబంధిత సమస్యలపై జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారులు చర్యలు తీసుకొని పరిష్కరించాలని తెలిపారు. అనంతరం డిసిపి మిటనఆలడుతూ జిల్లాఓ పెండింగ్‌లో ఉన్న కేసులను 60 రోజులలోగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని 2-3 రోజులలో ఆదిలాబాద్ నుండి అట్రాసిటి కోర్టు మంచిర్యాలకు రానుందని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో సామాజిక/సాముహిక దేవాలయాల ప్రవేశం కార్యక్రమం నిర్వహిస్తూ ఎస్‌సి., ఎస్‌టిలకు సామాజిక భద్రత, న్యాయం అందేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ ఈడి దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, వయోజన విద్యాధికారి, కమిటీ సభ్యులు జిలపెల్లి వెంకటేష్, బచ్చల అంజయ్య, రేగుంట లింగయ్య, లక్ష్మణ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి డి. మాధవన్, సభ్యులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పండుగలు స్నేహపూర్వకంగా జరుపుకోవాలి

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించే శ్రీరామనవమిని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ బుధవారం రోజు శ్రీరామనవమి శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించారు. ఇరువర్గాల ప్రజలు పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే రంజాన్ పండుగలను కూడా మతసామరస్యంతో స్నేహపూర్వకంగా జరుపుకోవాలని సూచించారు. ఎవరూ కూడా సోషల్ మీడియాలో వస్తున్నటువంటి పుకార్లను, వివిధ పోస్టులను నమ్మి ఆవేశాలకు లోనుకాకుండా శాంతి భద్రతలకు భంగం కలగచేయవద్దని సూచించారు. శోభాయాత్ర ప్రారంభమయ్యే దేవరకోట ఆలయ పరిసరాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. అలాగే పట్టణంలోని శోభాయాత్ర మార్గంలో ఉన్న గుంతలను పూడ్చివేసి రహదారిపై ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట డీఎస్పీ జీవన్‌రెడ్డి, ఎస్బి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, పట్టణ సీఐ మల్లేష్‌లు ఉన్నారు.

## దత్తత గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

*ఖానాపూర్, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి :**నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కొలాంగూడ గ్రామాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సందర్శించారు. ప్రధాన రహదారి నుంచి కొలాంగుడా గ్రామంలోకి నడుచుకుంటూ వెళ్లారు. కలెక్టర్‌ను గ్రామస్థులు సాంప్రదాయబద్ధంగా మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి అంగన్‌వాడీ భవనాన్ని సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కలెక్టర్‌తో గ్రామంలో తాగునీటికి చాలా ఇబ్బందులు పడుతున్నామని నీటి సమస్య తీర్చాలని కోరారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ గ్రామాల్లో ఉన్న సమస్యలు అన్ని తీరుస్తామని చెరువుల నుంచి పైప్‌లైన్ ఏర్పాటుచేసి ట్యాంక్‌ల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు. అలాగే గ్రామాల్లో ఉన్న కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, తదితర వాటిని పండించాలని, పోషక విలువలతో కూడిన మంచి ఆహారం తినడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని, అందుకు గ్రామాల్లో, కేంద్రాల్లో కిచెన్‌షెడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ వారితో అన్నారు. ఐటిడిఎ ట్రైబల్‌వెల్ఫేర్ కింద అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు రూ.50,000 రూపాయలు అందజేస్తామని అందుకు సంబంధించిన దరఖాస్తులను చేసుకోవాలని తెలిపారు. స్త్రీనిధి నుంచి గొర్రెల పెంపకం కొరకు 73 వేల రూపాయలు లోన్ ద్వారా ఇవ్వడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మొక్కలను పెంచి మంచి వాతావరణంను ఏర్పాటుచేయాలని గ్రామ ప్రజలకి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిఆర్‌డివో విజయలక్ష్మి, ఇంచార్జి ఎంఆర్‌వో చిన్నయ్య, ఎంపిపి, సర్పంచ్ తదితరులు ఉన్నారు.

## 10వ తరగతి వార్షిక పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలి

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుండి 13వ తదేఈ వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించం జరుగుతుందని, ఈ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిఆల్ల కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సమీక్షలో జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు , జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఎస్‌పి సురేష్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి



అశోక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 39 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 7151 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హజారు కానున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎండ తీవ్రత దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని ప్రతీ పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు త్రాగునీటి వసతి, విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్‌టీసీ బస్సులు, ఇతర వాహనాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ రాజేశ్వర్, అదనపు ఎస్పి అచ్చేశ్వర్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, పరీక్షల ఆర్డినేటర్ ఉదయ్‌బాబు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులపై చర్చ

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**




లోకేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ వద్ద ఉన్న నివేదికలతో సమావేశానికి హాజరయ్యారు. ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ చెట్లు 90 శాతం సబ్సిడీతో ఇస్తున్నామని చెప్పారు. ఎకరాకు 50 మొక్కలు పెట్టాలన్నారు. పంట నాలుగు సంవత్సరాలకు వస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ ప్యాక్టరీలు జూన్ జూలై వరకు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఎకరాకు 1,50,000 ఆదాయం వస్తుందని తెలపడం జరిగింది. ఇప్పటి వరకు మండలంలో 87 మంది రైతులు మొక్కలు నాటడం జరిగిందన్నారు. విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మండలంలో 30 నుంచి 35 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నాయని, ఏప్రిల్ నెలలో ఎస్ఎస్‌సీ పరీక్షలు ఉన్నందున పర్యవేక్షణలో ఉన్నాయని తెలిపారు. రవాణాశాఖ అధికారి భైంసా నుంచి గడ్‌చాంద వరకు నాలుగు ట్రిప్పులు బస్సులు నడుపుతున్నామని తెలిపారు. ఇక ఆప్కారిశాఖ అధికారి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఉన్న బెల్టు షాపులనకు తీసివేయిస్తున్నామని చెప్పగా నాయకులు ఏ గ్రామంలో ఎత్తివేస్తారో చూపాలని ప్రశ్నించారు. కొందరు నాయకులు మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి చెక్కులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని అడగగా ఎంఆర్‌వో దరఖాస్తు ఫారాలు సకాలంలో మా సిబ్బందికి అందివ్వకుండా వారి దగ్గరే ఉంచుకుంటున్నారు. మళ్లీ మేము పిలిపించి దరఖాస్తు ఫారాలు తీసుకుని పంపించడం వలన చెక్కులు పంపిణీ చేయడం ఆలస్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లలిత భోజన్న, ఎంపిడివో సల్మాన్‌రాజ్, ఎంఆర్‌వో సరిత, పిఏసిఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు ప్యాడ్స్ అందజేత

**భైంసారూరల్, ప్రభాతవార్త :**



భైంసా మండల కేంద్రంలోని దేగాం గ్రామంలో సెకండరీ పాఠశాల దేగాంలో ప్రధానోపాధ్యాయులు మారె రావు వినోద్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ఎగ్జామ్స్ ప్యాడ్స్, పన్సిల్లు, స్కేలు, చేతి గడియారం అందజేయడం జరిగింది. అలాగే పదో రతగతిలో ఎక్కువ మార్కులు వచ్చిన వాళ్లకు తగిన బహుమతులు ఇవ్వబడుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ లత తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ గ్రామీణ మిషన్ ఫేస్-2 కార్యక్రమం ముగింపు

**ముధోల్, ప్రభాతవార్త :**



స్వచ్ఛభారత్ గ్రామీణ మిషన్ ఫేస్-2 శిక్షణలో భాగంగా మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఇందులో భాగంగా ముధోల్‌లోని రైతు వేదికలో క్షేత్రస్థాయిలో సందర్శనలో భాగంగా నిర్వహించిన పనుల గురించి చర్చించారు. అనంతరం క్షేత్రస్థాయి సందర్శనలో జరిగిన సర్వే, అనుభవాలను అధికారులు బృందాల వారీగా తెలియజేశారు. ఇందులో అన్ని ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమాన్ని గ్రామాల్లో అమలుపర్చి పచ్చదనం, పరిశుభ్రతతో పాటు ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా ఇంకుడు గుంతలు, సామాజిక ఇంకుడు గుంతలు నిర్మించుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ప్రజలు మరుగుదొడ్లను పూర్తిస్థాయిలో వినియోగించే విధంగా అధికారులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సదానందచారి, శిరీష, గంగాధర్, ఉమ్మడి ముధోల్ మండల పంచాయతీ సెక్రటరీలు, క్షేత్ర సాంకేతిక సహాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దళితబంధు పథకం మలివిడతపై కసరత్తు

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**

ప్రస్తుతం దళితబంధు పథకం మలివిడతపై అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఈ సారి నియోజకవర్గానికి 1100 యూనిట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చేనెల 1న లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారు. తొలి విడతలో నియోజకవర్గానికి 100 మందిని ఎంపిక చేయాలన్న నిబంధన ఉండడంతో నిర్మల్, ముధోల్‌లోని 100 మంది చొప్పున ఖానాపూర్‌లో నాలుగు మండలాల్లో 61 మందిని ఎంపిక చేసి యూనిట్లు స్థాపించారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ

**ఖానాపూర్, ప్రభాతవార్త :**



వార్షిక పరీక్షలకు హాజరు కాబోతున్న విజేత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకి అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సౌజన్య టీచర్ విద్యార్థులకి ఎగ్జామ్ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకి ఎగ్జామ్స్ మెటీరియల్ అందించిన సౌజన్యను అభినందిస్తూ భవిష్యత్తులో మంచి కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయురాలు సౌజన్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళలకు ఉత్సాహం నింపిన ఆల్ఫోర్స్ కళోత్సవం

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**





విద్యార్థులకు కలలపట్ల అవగాహన కలిగి ఉండాలని, వాటిలో నైపుణ్యం పొందేవిధంగా ప్రోత్సాహాన్ని అందించి వారికి అన్ని రకాలుగా చేయూతనివ్వాలని జిల్లా విద్యాధికారి, డాక్టర్ ఎ.రవీంధర్‌రెడ్డి, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేంధర్‌రెడ్డిలు అన్నారు.ఆల్ఫోర్స్ విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని, విద్యావిధానాన్ని ఉత్తేజపరుస్తుందని అన్నారు. అందుకు నిదర్శనం డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం అన్నారు. వారు విద్యతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాల అమలుపరిచి ఘన విజయం సొంతం చేసుకున్నారన్నారు. మొబైల్‌ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాటి వాడుకను తక్కువ చేయాలన్నారు. పలు కార్యక్రమాల్లో రాణించిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఆల్ఫోర్స్ అహర్నిషలు కృషిచేస్తుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జామ్‌లో నేడు శ్రీరామ నవమి సందర్భంగా ముస్తాబు

**సారంగాపూర్, ప్రభాతవార్త :**

సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా హిందూవాహిని ఆధ్వర్యంలో ఆలయాన్ని , వీధి కూడళ్ల వద్ద అంగరంగ వైభవంగా తోరణాలు అలంకరించి ముస్తాబుచేశారు. ఈ కార్యక్రమంలో హిందూవాహిని నాయకులు కరిపె విలాస్, దాసర్ల ప్రశాంత్, తిరుమలచారి, బింటు, నరేష్, రాజేష్, బీఆర్ఎస్ కార్యకర్త ప్రశాంత్, రమేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## నిర్మల్ బస్‌స్టేషన్‌లో చలివేంద్రం ప్రారంభం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మల్ బస్టాండ్‌లో చలివేంద్రాన్ని బుధవారం రోజు డిపో మేనేజర్ సాయన్న ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని సత్యసాయి సేవా సమితి సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం సత్యసాయి సేవా సమితి సభ్యులు బస్టాండ్‌లో ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. సత్యసాయిసేవా సమితి సభ్యులకు డిపో మేనేజర్, పలువురు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండి రామన్న సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు శ్రీ లక్కడి జగన్‌మోహన్ రెడ్డి, సత్యసాయి సేవా సమితి సభ్యులు భీమ్ సేన్, మధు, నర్సారెడ్డి, సురేష్, జ్యోతి, సునీత, శ్రీమతి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

**కుభీర్, ప్రభాతవార్త :**



కుబీర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు బుధవారం రోజున ముగిశాయని కుబీర్ మండలం తహసిల్దార్ బి. విశ్వంబర్ తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పరీక్షల నిర్వహణకి అన్ని రకాల సౌకర్యాలు కల్పించి ప్రశాంత మైన వాతావరణంలో పరీక్షలు ముగిశాయని చెప్పారు. కళాశాల చీఫ్ సూపరిండెంట్ పి.సునీల్ కుమార్, డిపార్ట్‌మెంటల్ అధికారి వెంకటేశ్వర్లు, కళాశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ద్వితీయ సంవత్సరం రసాయన శాస్త్రం, వాణిజ్యశాస్త్రం పరీక్షలకు మొత్తం విద్యార్థులు హాజరయ్యారని చీఫ్ సూపరిండెంట్ తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**



లోకేశ్వరం మండలం పిప్రి గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా 10 లక్షలు మంజూరు కాగా బుధవారం రోజు పనులు ప్రారంభించడం జరిగింది. గడ్‌చాంద గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా 28 లక్షలు మంజూరు కాగా 18 లోలు సీసీ రోడ్డు నిర్మానానికి, 10 లక్షలు మురికి కాలువల నిర్మానానికి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ లోలం శ్యాంసుందర్, ఎంపిపి లలిత భోజన్న, పిఏసిఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, సర్పంచ్‌లు వెంకట్‌రావు, ముత్యవ్వ సాయన్న, ఎంపిటిసి మగ్గిడి రాణి అనిల్, టీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, మాజీ పిఏసిఎస్ చైర్మెన్ లక్ష్మణ్‌రావు, డైరెక్టర్ సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్‌చిన్నయ్య, నాయకులు సుధాకర్, శ్రీను, సోషల్ మీడియా అధ్యక్షులు బండి ప్రశాంత్ పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక తిలక్ స్టేడియం దగ్గర టీడీపి కార్యాలయంలో 41వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ అమనుల్లా ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు టిడిపి ప్రభుత్వ హయంలో 35వేల మందికి పరుగు పందెంలో ఉద్యోగాలు అందజేశారు. ప్రజలందరికి రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని పథకం ద్వారా అందజేశారు. మద్యపానం నిషేధాన్ని అమలు చేశారు. అప్పుడు కేంద్ర ప్రభుత్వం నుండి సింగరేణి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న 650కోట్ల రూపాయలను అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాఫీ చేయించారు. సింగరేణికి పదవీ 10 శాతం లాభాల వాటాను ఇచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వానిదేనని ఆయన ఈ సందర్భంగా పలు విషయాలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ప్రకాష్, పి.లక్ష్మీ, పద్మ, మని రామ్ సింగ్, వెంకటేష్, పెండ్యాల, శ్రీనివాస్, ఏ.శంకర్, ఎండి బుబ్రు, మచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశు మిత్ర వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

-ఏ వన్ ట్రైనింగ్ పూర్తి, కనీస వేతనం నిర్ణయం చేసి చెల్లించాలి

-ప్రభుత్వమే ఉచితంగా మెడికల్ కిట్, మందులు ఇవ్వాలి

సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి

-దూపల రంజిత్ కుమార్

మంచిర్యాల, ప్రభాతవార్త

పశు మిత్ర వర్కర్స్ యూనియన్ సిఐటియూ ఆధ్వర్యంలో పశు మిత్ర సమస్యలు పరిష్కరించాలని మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దూపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేలకు, మంత్రులకు, అధికారులకు వేతనాలు పెంచకుండా



వెట్టి చాకిరి చేయించుకోవడం చాలా దారుణం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వేతనం నిర్ణయం చేసి చెల్లించాలి. ఇర్పుల్ల శ్రీలత పశు మిత్ర వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పశువులకు వైద్యం అందించడానికి, పాడి పరిశ్రమకు మమ్మల్ని ఐకెపి నుండి తీసుకొని ట్రైనింగ్ ఇచ్చారు. కానీ కనీస వేతనం ప్రభుత్వం నిర్ణయం చేయకుండా గత 8సం॥ల నుండి ఉచితంగా సేవలు చేయించుకుంటున్నారు. పశువులకు ఇచ్చే మందులు కూడా ప్రభుత్వం ఉచితంగా ఇవ్వకపోవడంతో మేము డబ్బులు పెట్టి మందులు కొని రైతుల పశువులను వైద్యం అందిస్తున్నాం. ఏ వన్ ట్రైనింగ్ కూడా ప్రభుత్వం మధ్యలో ఆపేసింది. కనీసం ప్రభుత్వం మమ్మల్ని కార్మికులుగా కూడా గుర్తించడం లేదు. పీఫ్, ఈఎసఐ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలి. ఏ వన్ ట్రైనింగ్ కూడా పూర్తి చేయాలి. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి మల్లిక, .ఇల్లా ఉపాధ్యక్షురాలు మాణిశ్వరి, రవళి, రమదేవి, రేణుక, సంగీత, సంధ్య, మాధవి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సిఓఈలో విద్యా చైతన్య సదస్సు

బెల్లంపల్లి, ప్రభాతవార్త




ఉన్నత విద్యావకాశాలపై తల్లిదండ్రులకు చైతన్యం కలిగించేదిశగా సోమవారం రోజున 10వ తరగతి అనంతరం అందుబాటులో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ సిఓఈ బెల్లంపల్లిలో పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో విద్యాచైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రిన్సిపల్ ఐనాల సైదులు మాట్లాడుతూ పదవ తరగతి అనంతరం నాణ్యమైన విద్యనందిస్తున్న సంక్షేమ గురుకులాల సిఓఈలతో పాటు రాష్ట్రంలోనున్న సంక్షేమ గురుకులాలను ఉపయోగించుకొని ఉన్నత విద్యా అవకాశాన్ని పొందేలా పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. దరఖాస్తు కొండలు నునుపు అనే చందంగా కార్పోరేట్ విద్య పట్ల అతి ప్రేమను తగ్గించుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలకు ఎనలేని ప్రాధాన్యత నిస్తుందని ఇక్కడి బోధనాసిబ్బంది చిత్తశుద్ధితో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతు న్నారన్నారు. గత విద్యాసంవత్సరం రాష్ట్ర ర్యాంకు సాధించడమే కాకుండా ఐఐటి, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో సాధించిన విజయాలే నిదర్శనమన్నారు. తల్లిదండ్రులు బాధ్యతతో తమ పిల్లల ఎదుగుదలకు కావలసిన వనరులను సమకుర్చుకోవాలని సూచించారు. ఉన్నతవిద్య అందుకోవడానికి కావలసిన ఆత్మస్థైర్యాన్ని పిల్లలకు కలిగించడం వల్ల దేశంలో ఎక్కడికైనా వెళ్తారన్నారు. నాణ్యమైన ఉన్నత విద్యావకాశాలు పొందడానికి గురుకులాల్లో ప్రత్యేక ప్రణాళికతో సబ్జెక్టు నిపుణులతో తగిన సలహాలు అందిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

-నడిపెల్లి దివాకర్ రావు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, జాగ్రత్తలు పాటించాలని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులోని సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ ఆవరణలో డాక్టర్ కేర్ హోమియోపతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. 120 మంది ప్రజలకు బిపి చెక్ ఉచితంగా మందులు పంపిణి చేశారు. అనంతరం పలువురికి మందులు పంపిణి చేశారు. వైద్యుడు మల్లేష్, ఆసుపత్రి మేనేజర్ రజితలు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆరోగ్యాన్ని పరిరక్షించుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. కరోనా కాలంలో హోమియోపతి మందులు ఉచితంగా పంపిణి చేశారని ఇది అభినందనీయమన్నారు కరోనా నాటి నుంచి ఉచితంగా హోమియోపతి మందులు అందజేయడం గొప్ప విషయమన్నారు. హోమియోపతి వైద్యంలో సాధారణ దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స ఉంటుందని తెలిపారు. వ్యాధి తీవ్రత ఎలా ఉన్నా హోమియోపతి చికిత్సలు తీసుకోవాలన్నారు. కరోనా కాలంలో హోమియోపతి మందులు ఎంతో ఉపయోగ పడ్డాయన్నారు. ఎదిగే దశ నుంచి వృద్దుల వరకు ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ చూపి పౌష్టికా హారాన్ని తీసుకోవాలన్నారు. ఉదయం, సాయంత్రం వ్యాయామాలు చేయాలన్నారు. మెడికల్ క్యాంపు నిర్వహించిన వైద్యులను అభినందించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ మాట్లాడుతూ హోమియోపతి వైద్యంతో మేరుగైనా చికిత్స అందుతుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించాలని వ్యాధి ఎలాంటిది అయిన ప్రాథమిక దశలోనే చికిత్స తీసుకోవాలన్నారు. పోషకాలతో కూడిన ఆహారంతో ఆరోగ్యకార చిట్కాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నరెడ్ల శ్రీనివాస్, నడిపెల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాల వార్త

# తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎరుకల కులస్తులంతా ఐక్యం కావాలి

బెల్లంపల్లి, ప్రభాతవార్త

అనాది కాలంనుండి అణిచివేతకు గురువతున్న ఎరుకల కులస్తుల అదేవిధంగా ఎరుకల కులస్తులు హక్కులకై ఏర్పడిన వివిధ ఎరుకల సంఘాలు ఐక్యం కావాలని టియెపీఎస్(తెలంగాణ ఎరుకల ప్రజా సమితి) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ఉంద్రాళ్ల రవి అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఎరుకల కులస్తుల జీవితాల్లో ఎలాంటి మార్పురాలేదని అభివృద్ధిలో, ఆర్థికంగా కానీ ఎరుకలు అట్టడుగు స్థాయిలో జీవనం సాగిస్తున్నారని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం మాకు ఎలాంటి పథకాలను అందించడం లేదని ముఖ్యంగా మంచిర్యాల జిల్లాకు సంభంధించిన ఎరుకల కులస్తుల జీవనం దుర్భరంగా మారిందని ఇకనైనా మంచిర్యాల జిల్లా ఎరుకల కులస్తులంతా ఏకమై మనకు అందవలసిన సామాజిక ఫలాలు అందిపుచ్చుకోవాలంటే మనమంతా ఏకమై తమ గిరిజన హక్కులు కల్పించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అందరూ ఇకనుండి ఏకతాటిపైకి వచ్చి మన కులస్తులని అభివృద్ధిలోకి నడిపించుకోవాలని ఓ ప్రకటనలో తెలియజేశారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో పల్లె ప్రగతి, ఉపాధి హామీ పథకంపై సమీక్ష సమావేశం

వేమనపల్లి, ప్రభాతవార్త



వేమనపల్లి మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ అల్లూరి లక్ష్మయ్య అధ్యక్షతన పల్లె ప్రగతి ఉపాధి హామీ పథకం కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇట్టి సమీక్షలో పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు మాట్లాడుతూ స్మశాన వాటికలో నీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యంపై దృష్టి పెట్టాలని తడి చెత్త, పొడి చెత్త సేకరణ 100శాతం పన్నుల వసూలు చేయడం పై సమాక్షించారు. ఎపిఓ సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో కూలీల సంఖ్య పెరిగే చర్యలు తీసుకోవాలి అని నర్సరీ మొక్కల పెంపకం పై శ్రద్ధ వహించాలి అని కోరారు. ఈ సమీక్షలో ఇసి మధుకర్ సాంకేతిక సహాయకులు పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తీరు దుర్మార్గం

-బిఎస్పి పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఎం.వి.గుణ

మంచిర్యాల, ప్రభాతవార్త



బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై గత మూడు రోజులుగా వస్తున్న న్యూస్ ఆరోపణలు కావు, వాస్తవాలు అని, ఒరిజిన్ డైయిరి వారిని చేయకపోతే తన వాటా పెట్టుబడిగా తుడుం ప్రకాష్‌తో అగ్రిమెంట్ చేయించి రెండు ఎకరాల భూమి అని చెప్పి ప్రభుత్వ భూమిని తన భూమిగా చూపించి కోటి రూపాయలలు ఇవ్వాలని భూమి పూజ చేయించారని, మందు, చిందు, విందు అని రకాలుగా జల్సాలు చేసి అది ప్రభుత్వ భూమి అనే విషయం బట్టబయలు అవడంతో కోటి రూపాయలు ఇవ్వాలని బ్లాక్ మెయిల్ చేసి కంపెనీ వారి నుండి అప్పటికే దాదాపు ఇరవై లక్షలు తీసుకున్నాడని కొంతమందిని రైతులు డబ్బులు చేయించగా, కంప్లైంట్ ఇచ్చిన వారి మీదే అక్రమ కేసులు పెట్టించారని ఉద్దేశ్యపూర్వకంగా ఆది నారాయణ మీద 13 అక్రమ కేసులు పెట్టించారని ఇప్పటికైనా ఎమ్మెల్యే చిన్నయ్య పద్ధతి మార్చుకోవాలని, బిఎస్పి పార్టీ మహిళా కార్యకర్తలే బుద్ధి చెప్తారని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరలన సెక్రటరీ కనకం విజయ్, బిఎస్పి పార్టీ జోనల్ మహిళా కన్వీనర్ బొడ్డు వినోద, అసెంబ్లీ కన్వీనర్ రాజకుమారి పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

**- కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు**
**-జడ్పీఎస్ఎస్ చింతగూడ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం**

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త:*





జీవితంలో మనిషిని ఉన్నత స్థాయికి చేరేందుకు దోహదపడేది చదువేనని, క్రమశిక్షణ,సన్మార్గంలో పయనించే విద్యను ప్రతీ ఒక్కరూ నేర్చుకున్నప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు పేర్కొన్నారు. బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని జడ్పీఎస్ఎస్ చింతగూడ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. జీవితంలో పాఠశాల దశ జీవితానికి పునాది లాంటిదని, విద్యార్థులు తమ ఉన్నత లక్ష్యాలను, గమ్యాలను నిర్ధేశించి వాటికి అనుగుణంగా కష్టపడాలన్నారు. విద్యను కష్టంగా భావించకూడదని, ఇష్టంగా చదివితే అద్భుతాలు సృష్టిస్తారని సూచించారు. ప్రతీ విద్యార్థి వ్యక్తిత్వాన్ని వికసింపజేసుకోవాలన్నారు. విద్యార్థులను లక్ష్యసాధనవైపు ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అనంతరం రూరల్ ఎస్ఐ సోనియా మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తేవాలని అన్నారు. క్రమశిక్షణతో మెలిగితే జీవింతలో ఉన్నత శిఖరాలకు చేసుకోవచ్చని అన్నారు. వీడ్కోలు సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి జామెట్రి బాక్సు, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గులాబ్‌రావు, కె.శ్రీను, మోహన్ దుర్గం, ప్రదీప్‌కుమార్, సాంబశివరావు, నరేందర్‌రావు, శైలజ, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ తార, మాజీ ఎంపిటిసి నాగేందర్, పంచాయతీ కార్యదర్శి హరీష్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్, కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్ఓ

*కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త:*



పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం డయాలసిస్ మరియు కంటి వెలుగు కేంద్రాన్ని డీఎంహెచ్ఓ రామకృష్ణ సందర్శించారు. కంటి వెలుగు కార్యక్రమంలో పేషెంట్లకు వినియోగించే అద్దాలపై, డయాలసిస్ చేసే విధానాన్ని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతీ ఒక్క సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఎలాంటి సమస్యలు ఉన్న ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు. నవేగాం బస్తీ సర్‌సిల్క్ ఏరియాలలో గల పీఎస్‌పిలను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారాంనాయక్, డీఐఓ కృష్ణ ప్రసాద్, సిహెచ్ఓ ఐజాక్, హెచ్ఈఓ కోటేష్,జూలా చంద్రయ్య, ఖాదర్ పాషా, ఏఎన్ఎంలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

*పెంచికల్‌పేట్,ప్రభాతవార్త:*

పెంచికల్ పేట్ మండలంలోని స్తానిక పోలీస్‌స్టేషన్ పోలీసులు మీకోసంలో భాగంగా మండల స్థాయి టోర్నమెంట్ ముగింపు వేడుకలో ముఖ్య అతిథులుగా డీఎస్పి కరుణాకర్, సీఐ నాగరాజు పాల్గొని క్రీడాకానులను ఉద్దేశించి మాట్లాడారు. గెలుపు, ఓటములు సాధారణం అని ఆటలో పాల్గొనడం ముఖ్యమని, అందరూ క్రీడలలో పాల్గొని శారీక, మానసిక, దృడత్వాన్ని పొందాలని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం, నగదు అందజేశారు. మొదటి బహుమతి మొర్లి గూడ జట్టుకు రూ. 10 వేలు, రెండో బహుమతి కమ్మర్‌గాంకు రూ. 7 వేల రూపాయలు, తృతీయ బహుమతి ఎల్కపల్లి జట్టు విజయం సాధించగా జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంత ఘనంగా టోర్నమెంట్ నిర్వహించిన ఎస్ఐ విజయ్, సిబ్బందిని సహకరించిన సర్పంచ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్, సర్పంచ్ ఫక్షరం అధ్యక్షులు ఉపాసి సంజీవ్, పోతెపల్లి సర్పంచ్



చంద్రమౌళి, కమ్మర్‌గాం, మొరలిగూడ సర్పంచ్‌లు, అగర్‌గూడ సర్పంచ్ సుధాకర్, ఎంపిటిసి రాజన్న, ఎంపిడిఓ గంగాసింగ్, ఎల్కపల్లి ఉప సర్పంచ్ రమేష్; నాయకులు చౌదరి బండు, బిట్టు శ్రీనివాస్, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి స్థల పరిశీలన

*జైనూర్ ,ప్రభాతవార్త:*



వచ్చేనెల 2న నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం కోసం బుధవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జడ్పీ చైర్ పర్సన్ కోవలక్ష్మి స్థలాన్ని పరిశీలించారు. ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని డబుల్‌బెడ్‌రూం ప్రాంతంలోని బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సభలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని నాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇ ంతియాజ్ లాలా, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలిబ్, ఎంపిపి కుంర తిరుమల, విశ్వనాథ్, వైస్ ఎంపిపి చిర్లె లక్ష్మణ్, సమకార సంఘం చైర్మన్ కొడప హన్నుపట్లే, ఎంపిటిసిలు భగవంత్‌ఆవు, జుగాది రావు, సర్పంచ్‌లు పార్వతి లక్ష్మణ్, మడావి బీమ్‌రావు, గేడాం లక్ష్మణ్, సీనియర్ నాయకుడు అంబాజిరావు, నాయకులు షేక్ అబ్బు, హైదర్, తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్ మున్సిపాలిటి ఆధ్వర్యంలో జీరో వేస్ట్ అతర్జాతీయ దినోత్సవం

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:*




కాగజ్‌నగర్ మున్సిపాలిటి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, కమీ షనర్ అంజయ్యలు బుధవారం 2023 జీరో వేస్ట్ అతర్జాతీయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించి చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని కోరారు. అనంతరం పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ డి. ప్రణీల్, శానిటరి ఇన్‌స్పెక్టర్లు బి. శ్రీనివాస్,ఎం.శంకర్, సిబ్బంది ,ఎస్‌హెచ్‌జి మహిళలు, కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు, జేకే పేపర్ మిల్స్ లిమిటెడ్ సిబ్బంది, సీఇఇ టీమ్ మెంబర్ వినల్ పాల్గొన్నారు.

**కుమురంభీం ఆసిఫాబాద్ వార్త**

## జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు పార్టీ వేడుక

*పెంచికల్‌పేట్,ప్రభాతవార్త:*



పెంచికల్‌పేట్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం ఉదయం 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పార్టీ వేడుక నిర్వహించార. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలతో, కామేడి స్క్రిట్స్‌తో అలరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పీటిసి సముద్రాల సరిత, సర్పంచ్ గణపుం కావ్య పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భాను ప్రకాష్ మాట్లాడుతూ గతంలో వచ్చిన ఉత్తీర్ణత లాగనే ఈ సారి కూడా 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి మండలంకు మంచి పేరు తేవాలని, ఇక్కడ ఏర్పడ్డ మీ స్నేహం ఈ రోజుతో విడిపోకుండా ఎప్పటికి స్నేహంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ గంగాసింగ్, సర్పంచ్‌లు జాజిమొగ్గ శ్రీనివాస్, పాలె సుధాకర్, ఎస్ఎంసీ చైర్మన్ పోశన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చౌదరి తిరుపతి, సముద్రాల రాజన్న, ఉపాధ్యాయులు యాదగిరి, సుజాత, పీటి శ్రీధర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు పార్టీ వేడుకలు

*వాంకిడి,ప్రభాతవార్త:*



వాంకిడి మండలంలోని ఇందాని గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 9వ తరదిత విద్యార్థులు ఫేర్వేల్ పార్టీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ సుభాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పదవ తరగతి పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో రాసి మంచి మార్కులు సాధించాలని ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణ కలిగి ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వేర్వేరుగా ప్రధానోపాధ్యాయులు రాథోడ్ సుభాష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్,రాజు, రమాదేవి, రాథోడ్, ప్రకాష్,దశరథ్,శివకుమార్, దేవయాని, చెన్నూరి ప్రకాష్, కలేరాం, సరస్వతి, సీఆర్‌పి సందీప్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవి పాఠశాలలో వీడ్కోలు హంగామా

*సిర్పూర్(టి),ప్రభాతవార్త:*



సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో వీడ్కోలు హంగామా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఎంపీపీ ఈర్ల సత్యనారాయణ, ఉప సర్పంచ్ తోట మహేష్ పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి మొదటి ర్యాంకు సాధించాలనే ఉద్దేశ్యంతో చదవాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి భయానికి గురికావద్దని తెలిపారు. విద్యార్థులు మొదటి ర్యాంకు సాధించిన వారికి 5 వేల రూపాయల బహుమతి ప్రతీ ఒక్క విద్యార్థికి అందజేస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ పదోత రగతి విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పిస్తూ పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నాగసుధ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలి

### -ఐటీడీఏ ఇన్‌చార్జి ప్రాజెక్టు అధికారి కె.వరుణ్‌రెడ్డి

ఉట్నూర్, ప్రభాతవార్త:

విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని ఐటీడీఏ ఇన్‌చార్జి పిఓ కె.వరుణ్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం రాత్రి మండలంలోని జాండా బాలికల ఆశ్రమ పాఠశాల 50 ఏండ్ల స్వర్ణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రాజెక్టు అధికారి సరస్వతీ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని



ప్రారంభించారు. ఈసందర్భంగా పీఓ మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా ఆధునాతన పద్ధతులను అవలంభించి విద్యాబుద్ధులు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యం కల్పించి వారిని ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం అధికారులను జ్ఞాపిక శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఐటీడీఏ డీడీ దిలీప్‌కుమార్, పీడీ విశ్వనాథ్, ఏటీడీఓ క్రాంతి కుమార్, జిల్లా సార్ మేడి మెస్రం దుర్వ పటేల్, సర్పంచ్ మడావి ముక్తా రూప్ దేశ్, ప్రధానోపాధ్యాయులు నెహ్రూ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో విద్యార్థులకు శాపంగా మారింది

### - బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతంలోని యువతకి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఐటీఐ కళాశాల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా విద్యార్థులకు శాపంగా మారిందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థను సందర్శించి సిబ్బందిని, విద్యార్థులను సమస్యలు అడిగి



తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐటీఐ కోసం కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్లించి విద్యార్థుల నోట్లో మట్టి కొడుతున్నారని, ఇక్కడ కేవలం 30శాతం బోధనా సిబ్బంది మాత్రమే ఉన్నారని, వృత్తి నైపుణ్యం పెంపొందించే పరికరాలు కూడా లేవని, విద్యార్థులకు నెల నెలా ఇచ్చే స్టైపెండ్ కూడా గత కొంత కాలంగా ఇవ్వడం మానేశారని, మూత్రశాలలు లేక విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట నాయకులు గన్నోజి విజయ్‌కుమార్, శివయ్య, తాటి సతీష్, సతీష్‌రెడ్డి ఉన్నారు.

## దెబ్బతిన్న పంటల సర్వే చేపట్టిన అధికారులు

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఇటీవల కురిసిన వడగళ్ల వర్షానికి ప్రభావితమైన జొన్న, మొక్కజొన్న పంటల సర్వేను జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య పరిశీలించారు. మండలంలోని గాజిలి, రాయ్‌పూర్, తర్నం(కె) గ్రామాల్లో జరుగుతున్న పంట నష్ట సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో జిల్లా అధికారి పాల్గొని సర్వే అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క నష్టపోయిన రైతు పంటను సర్వేలో నమోదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి భాస్కర్, సర్పంచులు రాజుయాదవ్, విశాల్, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు గడ్డం భీమ్‌రెడ్డి, సర్వే అధికారులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాన్పమేడిగూడ రోడ్‌లో పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు స్వర్గీయ బోయిని రాజయ్య జ్ఞాపకార్థం కూమారుడు బోయిని రాంచందర్, డిప్యూటీ తహసీల్దార్ సహకారంతో పరీక్షకు అవసరమైన సామాగ్రిని ఉపాధ్యాయులు, విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యవాన్ చిక్టే మాట్లాడారు. పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్‌లు, పెన్సిల్ తదితర వస్తువులను అందజేయడం అభినందనీయమన్నారు. దాత బోయిని రాంచందర్ డిప్యూటీ తహసీల్దార్‌ల సేవ గుణం అందరికీ ఆదర్శమని అన్నారు. విద్యార్థుల తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు ఎలాంటి ఆందోళన లేకుండా రాసి విజయం సాధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పోలవేణి ఆడేల్లు, ఉపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు బెతం సంతోష్, గుంటుకు నాందేవ్, కృష్ణమూర్తి, ఆర్ష దేవదాస్, ఆడె పవన్, పెంటపర్తి ఊశన్న పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన బలరాం జాదవ్

బోథ్, ప్రభాతవార్త:



గుడిహత్నూర్ మండలంలోని టాకిగూడ గ్రామానికి చెందిన కృష్ణకి కొన్ని రోజులుగా మూత్ర పిండాల వ్యాధితో బాధపడుతున్నాడు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ బుధవారం వారి ఇంటికి వెళ్లి కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని మనోధైరాన్నిచ్చారు. ఆయన వైద్యఖర్చులకు ఆర్థిక సాయం చేసి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బలరాంతో పాటు బీజేపీ మండల అధ్యక్షులు జాడి సుభాష్, రవి, మనోజ్, రాహుల్, సురేష్ ఉన్నారు.

## సరస్వతీ శిశు మందిరాలు సంస్కారానికి నిలయాలు

### -అలరించిన చిన్నారుల నృత్యాలు

నేరడిగొండ, ప్రభాతవార్త:



సరస్వతీ శిశు మందిరాలు సంస్కారానికి నిలయాలని అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని సరస్వతీ శిశు మందిర్ మొదటి వార్షికోత్సవంలో భాగంగా ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. తాను కూడా ఒకప్పుడు శిశు మందిర్ విద్యార్థినే అని తన పాత జ్ఞాపకాలు వారితో పంచుకున్నారు. శిశు మందిం పాఠశాలలో చదువుకున్న ప్రతి ఒక్క విద్యార్థిలో జాతీయ భావాలు, సేవా భావాలు కలిగి ఉంటాయని, చదువుతో పాటు సంస్కారం, దేశ భక్తి, హిందూ సాంప్రదాయం నేర్పే చదువుల గుడులు శిశు మందిరాలని, ఒకప్పుడు ఇప్పుడు ఎప్పుడు శిశు మందిరాలు జ్ఞాన గ్రంథాలని, ఎందరో మంది మహనీయులను తీర్చిదిద్దాయని, వాటిని కాపాడే బాధ్యత అందరికి ఉందన్నారు. అదే విధంగా తన ఒక నెల జీతాన్ని పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచ్ వెంకటరమణ, ఎస్సై సాయన్న, ఎంఈఓ భూమారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు మీనా, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## చిరుధాన్యాలపై అవగాహన

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని కూర గ్రామంలో చిరుధాన్యాలతో ఉండే పోషక విలువల గురించి ఎస్‌హెచ్‌జీ మహిళలకు అవగాహన కల్పించారు. బుధవారం వీరికి కూర ఒకటవ నంబర్ అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు బి నర్సమ్మ పోషక విలువల గురించి డ్వాక్రా మహిళలకు, పిల్లలకు చెప్పడం జరిగింది. మినుములు చిరుధాన్యాల గురించి వారికి అవగాహన కల్పించారు. పోషక విలువలు ఏ ఏ పదార్థాలలో ఉంటాయో వారికి చెప్పారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సీడీపీఓ వినూత్న అన్నారు. బుధవారం మండలంలోని వడగావ్ గ్రామంలో పోషణ అభియాన్‌లో భాగంగా మహిళ సమాఖ్య సభ్యులకు నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ చిరు ధాన్యాలలో పిండి పదార్థంతో పాటు ప్రోటీన్లు, పీచు పదార్థం, ఇనుము, క్యాల్షియం వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటాయని తెలిపారు. మహిళలు, గర్భిణులు సంపూర్ణ ఆరోగ్యానికి వీటిని ఆహారంలో ఒక భాగం చేసుకోవాలని సూచించారు. చిరుధాన్యాల వలన కలిగే ఉపయోగాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు తగిన జాగ్రత్తలను పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ జంగుబాయి, కో ఆర్డినేటర్ పురుషోత్తం, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## 151 ఎడ్లబండ్లతో శ్రీరాములవారి వివాహానికి పాలకొరక

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి రాం మందిరం వరకు 151 ఎడ్లబండ్లతో శ్రీ రాముల వారి వివాహానికి పాల పోరక తీసుకెళ్లడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఊరేగింపులో జడ్పీ చైర్మన్ పాల్గొన్నారు. రాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో రితేష్ రాథోడ్, లక్కారం మాజీ సర్పంచ్ మరసుకోల తిరుపతి, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు అరికిల్ల అశోక్, శేషరావ్ రాథోడ్, గోపాల్ సెట్, రాంచందర్, సాడిగే గోపాల్, స్సై రామ్‌గిరి శ్రీనివాస్, మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా కస్తూర్బా విద్యాలయ వార్షికోత్సవం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:

కాగజ్‌నగర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వార్షికోత్సవం మరియు 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం విద్యాలయ ప్రత్యేక అధికారి కొప్పుల జ్యోతి ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి కొప్పులు జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె తొలి పలుకులు పలుకుతూ బాలికలందరూ కస్తూర్బా గాంధీని ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయ సాధన కోసం అన్ని రంగాల్లో ముందుకు నడవాలని అన్నారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు శుభాశీస్సులు తెలిపి విద్యాలయానికి మరియు పోషకులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా కాగజ్‌నగర్ మండల విద్యాధికారి గడ్డం బిక్షపతి హాజరై వచ్చే పదో తరగతి పరీక్షలలో అందరూ పాస్ కావాలని ఆశీర్వదించారు. ప్రత్యేక అతిథిగా హాజరైన సమగ్ర విక్ష తెలంగాణ జిల్లా కోఆర్డినేటర్ శ్రీ



జంబోజు సత్తయ్య మాట్లాడారు. బాలికలందరూ మహిలా సాదికారికతతో ముందుకు సాగాలని బాలికలకు భరోసా ఇచ్చారు. కాగజ్‌నగర్ మండల నోడల్ అధికారి దేవాజి మాట్లాడుతూ కస్తూర్బా విద్యాలయంలో ఇంటర్ ప్రవేశపెట్టడం బాలికలకు వరం అన్నారు. భట్టుపల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి. నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ బాలికలు క్రమశిక్షణలతో చదివి పోషకలుకు, టీచర్స్‌కు మంచి పేరు తేవాలన్నారు. గౌరవ అతిథిగా హాజరైన పీఆర్‌టియూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్శ చంద్రశేఖర్ మాట్లాడుతూ బాలికల చదువు భవితకు వెలుగు అన్నారు. పీఆర్‌టియూ టీఎస్ మండల అధ్యక్షులు ఎనగంటి భిక్షపతి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను ఆలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాలయ పీఆర్‌టియూ రాణి నిర్మల, స్వాతి లక్ష్మి ప్రసన్న, విజయలక్ష్మి, సీఆర్‌టిలు వెంగమాంబ, జ్యోతి, శాంభవి, త్రివేణి, పేరెంట్స్ కమిటి సభ్యులు శంకర్, పోచయ్య, సంతోష్, సోనిరావు, తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న మంత్రి అల్లోల దంపతులు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



భద్రాద్రి రామయ్యను బుధవారం మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయం వద్ద మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు మంత్రికి వేధాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందించారు.

## ఇటుక బట్టీలో పోయిన పసి ప్రాణం

### -ముల్కల్ల ఇటుక బట్టీలో చిన్నారి మృతి

హాజీపూర్, ప్రభాతవార్త

మండలంలోని ముల్కల్ల గ్రామ శివారులోని ఎస్ఆర్ఎల్ ఇటుక బట్టీలో రెడ్డి దీపిక(3) అనే చిన్నారి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోటపల్లి మండలం నక్కలపల్లికి చెందిన రెడ్డి రాములు, శారద దంపతులకు నలుగురు సంతానం ముగ్గురు కుమారులు, ఒక కూతురు కాగా బ్రతుకు దెరువు కోసం పిల్లలతో కలిసి ముల్కల్ల ఎస్ఆర్ఎల్ ఇటుక బట్టిలో కూలీగా గత ఐదు నెలల క్రితం పనిలో చేరారు. వీరి కూతురు దీపికకు మంగళవారం రాత్రి తీవ్రంగా వాంతులు కావడంతో హుటహుటిన ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఇటుక బట్టి యజమాని వచ్చి గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని వారి సొంత ఊరికి తరలించారు. కాగా ఇటుకబట్టిల్లో ఎలాంటి రణ, ఆరోగ్య చర్యలు లేకుండానే ఇటుకబట్టీల యజమానులు లాభాపేక్షకు అమాయక కూలీలు బలవుతున్నారని పలు కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇటుక బట్టిల్లో ఏం జరుగుతుందో, అసలు సంబంధిత అధికారులు ఎందుకు అటువైపు పోలేకపోతున్నారని కార్మిక సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. చిన్నారి మృతి చెందిన కారణాలపై కూడా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ముధోల్‌లో పోలీసుల కవాతు

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ మండల మండల కేంద్రంలో బుధవారం రోజు పోలీసుశాఖ ఆద్వర్యంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని కవాతు నిర్వహించారు. ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, ఏఎస్సైలు, స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది ప్రధాన వీధులగుండా నిర్వహించిన కవాతులో పాల్గొన్నారు. సీఐ వినోద్ రెడ్డి మాట్లాడుతూ పండుగలనఉ ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రజలు సైతం తమవంతు బాధ్యతగా పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదోల్,తానూర్, లోకేశ్వరం, బాసర, ఎస్సైలు తఇరుపతి, విక్రమ్, సాయికుమార్, మహేష్, ఏఎస్సైలు సుదర్శన్ బౌద్ధ, స్పెషల్ పార్టీ పోలీసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాపూర్వకంగా కలిసిన కలెక్టర్

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మహా రాష్ట్రకు వెళ్తున్న సంద ర్భంలో నేడు నిర్మల్ ఫారెస్ట్ గెస్ట్‌హౌస్‌లో బసచేశారు. విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రఎడ్డి ఆమెకు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. మంత్రి ఫారెస్ట్ గెస్ట్‌హౌస్‌లో బసచేసిన సందర్భంగా భద్రతను కట్టుదిట్టం చేయాలని జిల్లా కలెక్టర్ పోలీసులకు తెలిపారు.

## ఘనంగా వసంత ఉగాది నవరాత్రి ఉత్సవాలు

### -కార్మికుల క్షేమం కోసం చండీయాగం
### -డైరెక్టర్(పిపి) వెంకటేశ్వర్ రెడ్డి

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 6గని వద్ద వసంత ఉగాది నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం జరిగిన చండీయాగం డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి, కార్పొరేట్(జియం) గురువయ్య, బెల్లంపల్లి రీజియన్ (సేఫ్టి) జియం జాన్ ఆనంద్‌లు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చండీయాగం ప్రత్యేకంగా కేవలం ఆర్కే 6 గనిపై మాత్రమే నిర్వహిస్తారని, కార్మికులు అధికారుల కుటుంబ సభ్యుల క్షేమం కోసం మైసమ్మ అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జియం త్యాగరాజు, ఏజెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, గని మేనేజర్ తిరుపతి, రక్షణాధికారి కాదాసి శ్రీనివాస్, ఇంజనీర్ శ్యామ్ కుమార్, గని కార్మికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ముధోల్ నియోజకవర్గంలోని కొందరు రైతులకు సాంకేతిక సమస్యల వల్ల రైతుబంధు రావడం లేదని, ఈ సమస్యని గుర్తించాలని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిఠల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. నూతనంగా రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను హైదరాబాద్‌లోనఇ కార్యాలయంలో కలిసి సన్మానించారు. ప్రభుత్వం చెరువులు, కాలువలు, రోడ్ల అభివృద్ధికి కొంత భూమి సేకరణ చేయగా సంబంధిత పట్టాలో మిగిలినిన భూమికి రైతుబంధు రావడం లేదన్నారు. దీంతో రైతులు పంట పెట్టుబడి సాయం కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు సంబంధిత నివేదికనఉ ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఈ సమస్య పరిష్కారం అయ్యేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్ సెక్రటరీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి హామీనిచ్చారు.

## భద్రాద్రి జల ప్రసాదంను ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో దివీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో భద్రాద్రి జల ప్రసాదం పేరుతో ఏర్పాటుచేసిన ఉచిత మంచినీటి 6 ప్లాంట్‌లనఉ దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివీస్ లాబొరేటరీస్ సభ్యులు సుమారు 6 కోట్ల 34 లక్షలతో తెలంగాణలోని ప్రముఖ ఆలయాల్లో 37 మంచినీటి ఫ్లాంట్ ఏర్పాటు చేస్తారని, ఒక యాదాద్రిలోనే 17 ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దివీస్ లాబరేటరీస్ వారికి భగవంతుడు కృపాకటాక్షాలు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయాల్లో దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్, ఆలయ ఈవో రమాదేవి, దివీస్ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

కుభీర్, ప్రభాతవార్త :



కుభీర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు బుధవారం రోజున ముగిశాయని కుభీర్ మండలం తహసిల్దార్ బి.విశ్వంబర్ తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పరీక్షల నిర్వహణకి అన్ని రకాల సౌకర్యాలు కల్పించి ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు ముగిశాయని చెప్పారు. కళాశాల చీఫ్ సూపరిండెంట్ పి.సునీల్ కుమార్, డిపార్ట్‌మెంటల్ అధికారి వెంకటేశ్వర్లు, కళాశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ద్వితీయ సంవత్సరం రసాయన శాస్త్రం, వాణిజ్యశాస్త్రం పరీక్షలకు మొత్తం విద్యార్థులు హాజరయ్యారని చీఫ్ సూపరిండెంట్ తెలిపారు.